

(నటులకు,దర్శకులకు,రచయితలకు,పాఠకులకు)

నట శిక్షణ



# సంభాషణలు





"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

## Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )





నటాలి

(Experimental Theatre Centre)

ప్రచురణలు

(నటులకు, దర్శకులకు, రచయితలకు, పాఠకులకు)

నట శిక్షణ

# సంభాషణలు

Er. కొత్తపల్లి బంగార రాజు ( రారాజు )

---

## విషయసూచిక


అభినందన - ఆచార్య జె.వి. ప్రభాకరరావు

నాటకం ఆడటం మాటలా ?! - Er. కొత్తపల్లి బంగార రాజు

---

వాచకము ( SPEECH ) - 7

1) ఏక స్త్రీ పాత్ర (సంభాషణలు) - 9

"యాంటిగని ","నీ కన్నా పశువు నయం"

2) ఏక పురుష పాత్ర (సంభాషణలు) - 13

"కన్యాశుల్కము""రాజా ఈడిపస్""ముద్రారాక్షసం""ఫణి""ఆరాధన"" పరీక్ష ""జాతీయజ్యోతి"

3) ద్వి స్త్రీ పాత్రలు (సంభాషణలు) - 24

" ఆలు "," కన్నె కన్న కలలు"

4) ద్వి పురుష పాత్రలు (సంభాషణలు) - 27

"భగదజ్జుకం"'ఏకో నారాయణ'విదూషకుని ఆత్మహత్య'కనరు వినరు మూర్ఖులు'ప్రారబ్ధం'
'ఆ...క...లి..' "తీరని బంధం"

5) ఏక స్త్రీ, ఏక పురుష పాత్రలు (సంభాషణలు) - 43

"శిరీషిక""గ్రహణం విడిచిన పూర్ణిమ","తిరస్కృతి","చీమ కుట్టిన నాటకం","నిరీక్షణ","మనిషి"

6) త్రి పాత్రలు (సంభాషణలు) - 55

"ఎక్సెప్షన్ అండ్ ది రూల్ ","దేహాంతర ప్రాప్తి","కథ చెప్పిన నిజం","కనబడుటలేదు""అనంతం"

7) బహు పాత్రలు (సంభాషణలు) - 67

"త్రిజాకీ యమదర్శనం","యుగసంధ్య","ఊరేగింపు","క్యూ"(1,2,3,4,5),"లయ",

<u>గమనిక:</u> ఆంధ్రా యూనివర్శిటీ, నాటక విభాగం, ప్రదర్శనలు- దర్శకత్వం:డా॥అత్తిలి కృష్ణారావు- గవర్నరు పాత్ర: శ్రీ కొత్తపల్లి బంగార రాజు. 1)ది.15-08-1975 2)ది.06-01-1976 సైన్స్ కాంగ్రెస్ - డెలిగేట్స్ సమక్షం- ( ఇందిరా గాంధీ పాల్గొన్న సభలు ) 3)ది.24-11-1974 ఆంధ్రా యూనివర్శిటీ గోల్డెన్ జూబిలీ ఫంక్షన్స్- 4) నాటక కథా స్థలం నూజువీడు కోటలో శ్రీ యం.ఆర్. అప్పారావు షష్ఠిపూర్తి ఉత్సవాల్లో - ( వారి వంశీకుల చరిత్రే ఈకథ. 5) ఆకాశవాణి లో ప్రత్యేక ప్రసారం.

---

# 3) ద్వి స్త్రీ పాత్రలు (సంభాషణలు)

---

నాటిక పేరు: " ఆలు " (మగ పాత్రలేని నాటిక)
(మగువల నాటిక) (మహిళామండలి నాటిక)

రచయిత: శ్రీ కొత్తపల్లి బంగార రాజు ( రారాజు )

పాత్రలు: సుగుణ , సుందరి

కొత్తగా పెళ్లయిన ఓ మగువ సంసార పక్షంగా జీవించడం, కష్టపడటం ఇష్టంలేక సినిమాల మోజులో, కాస్మటిక్స్ పై క్రేజ్‌తో జల్సాగా జీవితం గడుపుతుంటుంది.భర్తకు ఇష్టంలేక ఆమెలో మార్పుకోసం ఆమె అక్క వద్దకు పంపిస్తాడు. పరిస్థితుల ప్రభావం వల్ల అక్క వల్ల , ఆమెలో మార్పు వస్తుంది.

మహిళా మండలి వార్షికోత్సవ సభతో కథ ప్రారంభమౌతుంది. అక్కా చెల్లెల్లు సుగుణ, సుందరి, డయాస్‌పై ఉంటారు. సుగుణ అధ్యక్షురాలు కూడా. ఇంకా ఉపాధ్యక్షురాలు కాంతం, కార్యదర్శి కాంచన డయాస్‌పై ఉంటారు. వారి ఉపన్యాసాలలో ఫ్లాష్ బాక్‌గా ఇది వరకు జరిగిన దృశ్యాలు ప్రత్యక్షమౌతాయి.

సుందరి: (మహిళామండలి వార్షికోత్సవ సభలో మైక్ వద్ద నిలబడి మాట్లాడుతూ...)

వేదిక అలంకరించిన పెద్దలకు, సభను విచ్చేసిన తోటిమహిళలకు నా కళాభి వందనములు! సినిమా వల్ల సంఘం మీద చాలా చెడు ప్రభావం వుంటోంది. అతిసామాన్యులకి కూడా అందు బాటులో ఉన్న వినోదం ఈ రోజుల్లో సినిమాయే! ఇది వరలో తోలుబొమ్మలాటలు, వీధి నాటకాలు, స్టేజి నాటకాలు, భరత నాట్యం,భామా కలాపం, కూచిపూడి నృత్యం, హరికథలు, బుర్ర కథలు, మొ॥ కళా రూపాలు వినోదం లభించేది. కాని ఆట-పాట-మాట-నటన-నాట్యం- సంగీతం- ఆనందం- ఆహ్లాదం- అన్నీవున్నా సినిమా అందుబాటులో ఉండడంవల్ల అందరూ సినిమాలే చూస్తున్నారు. ఈ సినిమాల్లో వాస్తవికత లోపించింది. హీరో హీరోయిన్ పాటలు- రంగురంగుదుస్తులు- సుందరమైన ప్రదేశాలు -అద్భుతమైన భవనాల సెట్టింగ్‌లు,ఖరీదైన కార్లు -చూస్తూ అంతా భ్రమలోపడిపోతున్నారు.ఊహాలోకాల్లో తేలిపోతున్నారు. వాస్తవాల్ని గమనించడంలేదు, యువతీ యువకులు. అందరి విషయం అలావుంచి , నా విషయంలో జరిగిన సంఘటనలు ఒక్కసారి ఆలోచిద్దాం... ( లైట్స్ ఆఫ్).

( ఫ్లాష్ బాక్ ... సుగుణ ఇంట్లో డ్రాయింగ్ రూం )

సుందరి: ఏమిటక్కా. అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?

సుగుణ: అబ్బే ..ఏమీలేదు ...

సుందరి: అక్కా.. నువ్వు రమ్మంటే రాలేదు, కాని, సినిమా చాలా బాగుంది.రిలీజ్ అయిన తర్వాత ప్రతి రోజూ, ప్రతి ఆటా హౌస్ ఫుల్ అవుతోంది. ఎంత బాగుందో సినిమా !

సుగుణ: అది సరేలే.. ముందు..కాస్త బోజనం చెయ్యి, తర్వాత మాట్లాడు కోవచ్చును... ఒంటి గంట కావస్తోంది.

సుందరి: నీ బోజనం అయ్యిందా?

సుగుణ: లేదు. ఇంకా కొన్నిపనులుండి పోయినియ్యి, పిల్లలకి కేరేజీ, మీ బావ గార్కి కేరేజీ పంపించే సరికి ఈ టైమయింది.

సుందరి: నీతోపాటే నేనుకూడా ... నాకూ అంత తొందర లేదులే! అక్కా .. సినిమాలో అన్నీ ఫైట్‌లే - చాలా ఎంటర్ టైన్ మెంట్ గావుంది. రెండు గంటలూ తెలియకుండా గడిచి పోయినియ్యి. శ్రీదేవి ఓ పాటలో చాలా మంచి డిజైన్ చీరకట్టింది. ఆ డిజైన్ ఇంకా మన టౌన్‌కి రాలేదనుకుంటా....

సుగుణ:(ఇంతలో టేబుల్‌మీద వస్తువులు..టీపాయ్‌మీద వస్తువులు సర్దుతోంది-ఓచొక్కా తీసి, కుట్లు ఊడిన చోట్ల కుడుతోంది.) సుందరి...ఇలారా... నీకో విషయం చెప్తాను.

సుందరి:రోజూ చెప్పే విషయమే కదా !

సుగుణ:పెద్ద దానివవుతున్నావ్..నీకు ఇంకా బాధ్యతలు తెలియకపోవడం నాకు బాధగా ఉంది. మాయింటి దగ్గర ఉండగా నీవు సినిమాకి కాలక్షేపంకోసం వెళ్తున్నావ్..సరే.. మీ ఇంటి దగ్గర ఉన్నప్పుడు కూడా ఇలా కాలాన్ని గడుపుతూ ఇంటి పనులు మానేసి సినిమాలకి తిరగడం- ఖర్చు చేయడం - మంచిది కాదని ఇంకా గ్రహించ లేక పోతున్నావ్. ఇది ఏ ఇల్లాలికి మంచి పని కాదు. ఇంటి పనులు చేసుకోవాలి. ఆర్థికస్తోమత చూసుకొని ఖర్చులు చెయ్యాలి.

సుందరి:సినిమాలకి వెళ్లినంత మాత్రాన పెద్దఖర్చు అవదులెద్దూ!అదీ ఖర్చు అనుకుంటే ఎలా

సుగుణ:సినిమాలకేం ఎక్కువేం కాకపోవచ్చు.అలా ప్రతివిషయంలో చూసుకొంటే అది ఖర్చు అవుతుంది. సినిమాకని టిప్ టాప్‌గా తయారవటమూ -అలంకరణకోసం స్నోలు, పౌడర్లు, లిప్‌స్టిక్, బొట్లు, కాటుక, లేటెస్ట్ చీరలు,జాకెట్లు, మేచింగ్ కోసం గాజులు, ఆభరణాలు ఓహ్... ఇలా అన్నీ ఒక దానికొకటి తోడవుతాయి. తర్వాత రిక్షా అనీ, ఆటో అనీ ఇవన్నీ తలుచుకుంటే ... ఓ...

సుందరి: నీవు చేయలేవు అక్కా .. నీ తత్వం అది కాదు.

సుగుణ: నేనే కాదు ..ప్రతి గృహిణికి మోతాదు మించి అనవసరం.

సుందరి: అయినా నీకు సినిమా అంటే ఇష్టంలేక అలా అంటున్నావు. ఆ మాత్రం వినోదం లేక పోతే ఎలా?

ప్రవీణ : మేథ్స్ సబ్జక్ట్ లో లెక్కలకే దిక్కు లేదు. ఇంకా ఫిజిక్స్ లెక్కల సంగతి చెప్పాలా ?

భారతి : ప్రవీణా ... అటు చూడు .. పావని ఏదో పగటి కల కంటున్నాది...

( లైబ్రరీ లో )

ప్రవీణ : భారతీ ! లైబ్రరీకి వచ్చినా ... పావని నిద్రపోవడం మానలేదు.

భారతి : ప్రవీణా ! పావని కలలు కంటూనే ఉంటుంది...

ప్రవీణ : పావనికి ... రాత్రి లేదు, పగలు లేదు. హాష్టలైనా, లైబ్రరీ ఐనా నిద్ర మానదు.

భారతి : ఓ సారి క్లాస్‌లో కూడా కునుకు తీసింది. తెలుగు టీచర్ కంట్లో పడింది. నాలుగు అక్షింతలు వేశారు.

ప్రవీణ : హాష్టల్ లో బోజనం బాగా లాగిం చెయ్యడం... నిద్ర ...కలలు...

భారతి : చదువు నాస్తి ... గోవిందా ! .. గోవింద !......

గమనిక :ది.31-08-2004 ప్రదర్శన-ఏ.ఎస్.రాజా జూనియర్ కాలేజీ-దర్శకత్వం:శ్రీ కొత్తపల్లి బంగార రాజు.

---

## 4) ద్వి పురుష పాత్రలు (సంభాషణలు)

---

నాటిక పేరు- "భగదజ్జుకం " ( ప్రహసనం )

సంస్కృత మాతృక- బోధాయనుడు

అనువాదం- డా॥ గోపాలకృష్ణ అబ్బూరి

పాత్రలు - స్వాములవారు,శాండిల్యుడు

శాండిల్యుడనే శిష్యుడు బౌద్ధమత వ్యామోహమున పడి చెడినవాడు అప్రత్యక్షములను అతడు నమ్మడు; శబ్దప్రమాణమును విశ్వసింపడు, వేళకు భోజనము చూచుకొనును, అప్రయోజనమైన యనుతాపము చూపుచు భూతదయఅని యుసురుడుగుచున్న వేశ్య నుపచరింప బోవును;తగదన్న యాచార్యుని తెగతిట్టును. వెంగలితనమున ఇట్లు వెల్లడించుచున్న శిష్యుని పరివ్రాజకుడు ఎంతయు శాంతుడై చక్కదిద్దెను.

స్వాములవారు: ( ప్రవేశం )

(గట్టిగా)శాండిల్యా!...శాండిల్యా!...(అటూ ఇటూ చూసి ఇంకా గట్టిగా) శాండిల్యా! ... శాండిల్యా! ... ( మామూలుగా ) వీడెక్కడఘోరించాడు చెప్మా ! అజ్ఞానంలో పడి కొట్టుకొంటున్నాడు కుర్రసన్నాసి ! వాడి తీరే అంత! అడ్డమైన రోగాలకీ,ముసలితనానికి. ఆ తరవాత చావుకి సిద్ధమైవుందికదా యీదేహం! హఠాత్తుగా నది పొంగి పొర్లు కొస్తే ఎంత చెట్టైనావొక్కసారిగా కూలి పడుతుంది ... ఈ బతుకును నమ్ముకోవడం కష్టం- ఎన్నో జన్మల పుణ్యపరిపాక విశేషం వల్లవొచ్చిందిగదా యీ నరజన్మ. అదితెలియక భ్రమలోపడి, బలాన్నీ, యవ్వనాన్నీ,అందాన్నీ చూసుకుని మిడిసి పడిపోయి. అన్నివిధాలా చెడిపోతాడు మూర్ఖుడు. ఎంత చెప్పియేం లాభం! నా శిష్యుడు మూర్ఖుడని తేలిపోయాక కూడా వాణ్ణి తప్పు పట్టి

లాభంలేదు. వాణ్ణి చూస్తే జాలేస్తుంది. ఇహతప్పదు. వాణ్ణి మెల్లగా దారిలోకి తేవాలి. అంతే .. మళ్లీ పిలిచి చూస్తాను. ( గట్టిగా ) శాండిల్యా!... శాండిల్యా!...

శాండిల్యుడు: ( ప్రవేశం )

నేను బ్రాహ్మణ్ణి. పొట్టపొడిస్తే అక్షరం ముక్క లేకపోయినా మెళ్లోజంఝప్పోసమాత్రం వుంది. కాకులకీ పిండాలువేసి మిగిలిందేదో యిస్తే తిని బతికే కొంపలో పుట్టాను. కొంపలో తినడానికి తిండిలేకా, ఆకలికి తట్టుకోలేకా ఇంత పిండాకూడికి కక్కుర్తిపడి బౌద్ధం పుచ్చుకుని సన్నాసుల్లో కలిశాను. అక్కడ ... ఆ వెధవలు ... వొంటిపూటి సాపాటుగాళ్లు . మన ఆకలికి , వాళ్ల వొంటిపూటి సాపాటుకీ పొత్తుకుదిరిందికాదు. కట్టుకున్న <u>కాషాయచీవరం</u> చింపేసి, భిక్షాపాత్రని బద్దలుకొట్టి, వొక్క గొడుగునిమాత్రం వెంట తెచ్చుకున్నాను. ఇహ ఇప్పుడు .. ఈ ధూర్త స్వాముల వారికి సరుకులు మోసే గాడిదనైనాను.వీడు.. స్వాములవారు అంటే మా గురువు గారు యిక్కడే యెక్కడో తగలడివుండాలి.చూద్దాం-( అటూ ఇటూ చూసి) ఏడి వీడు! అరె! ఎక్కడికో చెక్కేశాడు... ఆఁ! అదీకథ! ఆకలేస్తే తిండికోసం పెందలాడే పరిగెత్తుంటాడు. నన్నొదిలేసి వొక్కడే <u>చపాయించాడు</u>. ఆలస్యం లేకుండా వెళ్లి పట్టుకోవాలి. లేకపోతే ఉపవాసము తప్పదు సుమతీ (ముందుకు వెళ్లి చూసి) ఓరి! ఇక్కణ్ణేవున్నారు. (దగ్గరగా వెళ్లి) స్వామీ క్షమించండి... క్షమించండి...

స్వాములవారు: శాండిల్యా! రా ! భయమెందుకు.

శాండిల్యుడు:అయ్యా స్వాములవారూ!నిత్యకళ్యాణం పచ్చతోరణంగా యెప్పుడూ మహోత్సవం లాగా సాగుతూ వుండే ఈలోకంలో- జీవితానికి సుఖమే ప్రధానంగా భావించే యీ లోకంలో - భిక్షాటన ఎలా చెయ్యగలుగుతున్నారండీ!

స్వాములవారు:అణకువగా,లేదనిపించుకున్నా బాధపడకుండా,స్వాభిమానం వదలిపెట్టి,బీద లింట్లోనే భిక్షాటనం చేస్తాను.దుఃఖమూ దోషమూ నిండివున్న యీలోకం,మొసళ్లతో నిండివున్న చెరువు లాంటిది. అంచేత ప్రమాదాల్లో పడకుండా జాగ్రత్తగా గడుపు కొస్తున్నాను.

శాండిల్యుడు:స్వామీ! నాకు తల్లీ తండ్రీ, అన్న దమ్ములూ యెవ్వరూ లేరు. వొంటరిగాణ్ణి. దైవానుగ్రహం నాకెందేకు చెప్పండి? నెత్తిన కొట్టుకోనా ! ధర్మం గిర్మం నాకు తెలీదు. పొట్టకూటి కోసం వచ్చాను.

స్వాములవారు:శాండిల్యా అవేం మాటలు ! తప్పు నాయనా తప్పు !

శాండిల్యుడు:తమరు సెలవిచ్చినప్రకారం ధర్మమూ అధర్మమూ కూడా బంధాలవుతాయి కదా! ... అన్నారా.. లేదా?

స్వాములవారు: నేనన్నది నిజమే నాయనా! ధర్మంగానీ, అధర్మంగానీయేదన్నా ఫలాన్ని కోరి చేస్తే-బంధాలే అవుతాయి.కోరికలేకుండా కర్మచేస్తే దేవతలు దానికి తగిన ఫలాన్ని

మైన డబ్బు ఎలాగైనా సంపాదిస్తాను. అవసరమైతే నా భార్య ప్రాణాలను కాపాడుకు నేందుకు మరొకడి ప్రాణం తీస్తాను. డబ్బు చేజిక్కించుకుంటాను.

( ఈమాటలు ప్రతిధ్వనిస్తుండగా నీడ మాయమౌతుంది)

<u>గమనిక</u> : ది.21-07-1979 నటాలి ప్రదర్శన -సెట్స్ & పర్యవేక్షణ :- శ్రీ కొత్తపల్లి బంగార రాజు.
( ఈ నాటికలో భార్య నీడలో మాట్లాడినట్లు కొడుకు - రాంబాబు, కూతురు- పద్మ కూడా నీడలుగా కనిపించి మాట్లాడతారు. ఇలాగే తప్పక ప్రదర్శించడం జరిగింది. కాని , కుటుంబ నియంత్రణ ప్రచార పోస్టర్ తల్లీ ,తండ్రీ, కొడుకు, కూతురు మొహాలున్నది ష్టేసెన్ సెట్‌లో వాడి, ఆ యా మొహాల్లో పాత్రల మొహాలు చూపించాలని, పథకం, కాని, పోస్టర్ లభ్యం కాక కుదరలేదు.)

---

## 6) త్రి పాత్రలు (సంభాషణలు)

---



నాటకంపేరు:"ఎక్స్‌సెప్షన్ అండ్ ది రూల్ "

"?ధర్మం ?న్యాయం"

రచన : MR. BERTOLT BRECHT

(THE EXCEPTION AND THE RULE )

అనువాదం: డా॥ గోపాలకృష్ణ అబ్బూరి

పాత్రలు: షాహుకారు, గైడ్, కూలీ.

ఉరఘాపురి ముందు చేరుకుంటే పెట్రోలియం బాగా లభిస్తుందని వేగంగా చేరుకోవాలని షావుకారు ప్రయత్నిస్తాడు. అతనితో మార్గం చూపించేందుకు గైడ్‌ని, సామాన్లు మోయడానికి కూలీని తీసుకొని పోతుంటాడు. ఉన్న వర్గాలు, లేని వర్గాలను ఎలా దోచుకుంటారో ఈ నాటకం తెలియజేస్తుంది. గమ్యం చేరేలోపలో అడవులూ, ఎడారులూ, నదులూ దాటి వెళ్లాలి. ఈ మార్గంలో కూలి వాణ్ణి ఎన్నో హింసలు పెడతాడు,చివరికి చంపేస్తాడు. న్యాయస్థానం కూడా షాహుకారు పక్షాన నిలిచి సహాయం చేస్తుంది.

అపకారికి ఉపకారం చేస్తే / రూలు కాదు ఎక్సెప్షన్/ లోకం తీరే రూలంటే / మినహాయింపే ఎక్సెప్షన్ .

### దృశ్యం- 1. ఎడారిలో పరుగు పందెం

(రెండు కారవాన్లు,అతివేగంగా ఎడారినిదాటుతున్నాయి.వాటిలో ఒకటి కొంచంవెనకపడిఉంది)

షాహుకారు: (తన మనుషులతో - ఒక గైడ్, కూలీ, కూలీ సామాన్లు మోస్తున్నాడు)జల్దీ, జల్దీ, త్వరగా నడవండి ! తిండి దండగ సోమరిపోతులు! ఛీ...మరో రెండు రోజుల్లో మనం చేరాలి స్టేషన్ హాన్ !అది మన మజలీ. వెనకబడ కూడదు.ఈరోజు వృధా కాకూడదు.అందరికన్నా ముందుండాలి మనం! తెలిసిందా! (ప్రేక్షకులతో) నేను పెద్ద షాహుకారును. నా పేరు కార్లాంగ్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sambhashanalu**

* * *